# కర్నూలు । నంద్యాల వార్త

॥ ఆగస్టు , 2022 | గురువారం | పేజీలు 4


## వైభవంగా ప్రారంభమైన శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధనోత్సవాలు

- ధ్వజారోహనంతో ఉత్సవాలకు అంకురార్పణ
- గోపూజ,అశ్వపూజ,లక్ష్మిపూజలతో ఉత్సవాలకు శ్రీకారం
- శ్రీ రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం,ఆగస్టు 10,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి 351వ ఆరాధన మహోత్స్వాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స్వాలను ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, డోలు వాయిద్యాలు నడుమ పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ధ్వజారోహనం చేసి ఈ ఉత్స్వాలకు అంకురార్పణ చేశారు.

2లో

## అరాచకాన్ని అరికట్టండి..

- నంద్యాల్లో రౌడీముకలను కఠినంగా శిక్షించాలి
- మాజీ ఎమ్మెల్యే భూమా

**నంద్యాల విద్య, ఆగష్టు 10, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో ఇటీవల కాలంలో హత్యలు పెరిగిపోతున్నాయని రౌడీమూకల చేతిలో దారుణహత్యకు గురైన సురేంద్ర కుటుంబాన్ని అదుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌ను నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి చర్చించారు. నంద్యాల పట్టణంలో రౌడీల అగడాలు అధికమవుతున్నాయని, ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని పేర్కొన్నారు. నిజాయితీతో వృత్తిపట్ల అంకితభావంతోపనిచేసిన సురేంద్రను నిర్ధాక్ష్యనంగా పొట్టనపెట్టుకున్న రౌడీమూకలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. సురేంద్ర కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా వచ్చేవిధంగా కృషిచేయాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి అదుకోవాలని భూమా కలెక్టర్‌ను అడిగారు. సురేంద్ర సంఘటనతో పట్టణంలో ఏవరినైనా చంపేయగలం అన్న ధైర్యం రౌడీమూకలకు వస్తుందని అదిలోనే ఇలాంటి రౌడీమూకలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. పట్టణంలో మహిళలు స్వేచ్ఛాగా తిరిగే అవకాశాలు కల్పించాలన్నారు. డీఎస్పీ అఫీసులో విధులు నిర్వహిస్తున్న పోలీసును నడిరోడ్డుపై వెంటాడి వేటాడి చంపితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఈ ప్రభుత్వంలో పోలీసులకు కూడ రక్షణ లేదా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెల్లదొరలపై తిరుగుబాటు చేసిన తెర్నేకల్ గ్రామస్తులు..

- సిపాయిల తిరుగుబాటుకు ముందే ఆంగ్లేయులపై పోరు
- ముత్తుకూరు గౌడప్ప చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి



**దేవనకొండ,ఆగస్టు 9,ప్రభాతవార్త** బ్రిటీష్ పరిపాలన కాలంలో వారి ఫిరంగులకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెర్నేకల్ గ్రామానికి ఉంది. రెండు శతాబ్దాల క్రితం సిస్తు చెల్లించలేదన్న కారణంతో బ్రిటీష్ సైనికులు ఆ గ్రామంపై యుద్ధం ప్రకటించారు. తెల్లదొరలకు ఎదురొడ్డి పోరాడి కొంతమంది వీరమరణం చెందారు. మరికొంతమంది గ్రామంలో గిడ్డన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. క్రీస్తుపూర్వం 1801లో ప్రజలు కరువు కాటకాలతో అల్లాడిపోయారు. పంచపాలెం గ్రామాలుగా తెర్నేకల్,పి కోటకొండ, కప్పట్రాళ్ల, పందికోన గ్రామాలకు ఆదోని డివిజన్‌గా చేసుకుని 98గ్రామాలకు తెల్లదొరల కలెక్టర్‌గా సర్ థామస్‌మన్రో వ్యవహరించేవాడు. భూమి శిస్తు చెల్లింపునకు గుమాస్తా శ్రీనివాసరావును తెర్నేకల్ గ్రామానికి కలెక్టర్ పంపించారు. ఆ గ్రామంలో పెద్దలు ముత్తుకూరు గౌడప్ప, రామిరెడ్డిలు భూమి శిస్తు చెల్లించలేమని గుమాస్తా శ్రీనివాసరావును వెనక్కు పంపారు. వారితో వచ్చిన సైనికులు గ్రామస్తులపై తిరగబడటంతో ఇద్దరు సైనికులను బంధించి హతమార్చారు. గుమాస్తా తప్పించుకుని సబ్ కలెక్టర్ విలియం థాక్‌రేకు చెప్పడంతో ఆయన సైనికులు ఫిరంగులతో గ్రామంపై యుద్ధం ప్రకటించారు. గ్రామపెద్దలు గ్రామస్తులతో సమావేశమై



బ్రిటీష్ వారు మన గ్రామంపై యుద్ధం చేయడానికి వస్తున్నారు. మనమందరం కలిసికట్టుగా ఎదురుదాడికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ సమీపంలో ఉన్న గిడ్డన్న బావి దగ్గర మహిళలు కారం,గంజి చేతపట్టుకుని కోట వెలుపల యుద్ధానికి సిద్ధమయ్యారు. అంతలో బ్రిటీష్ సైనికులు ఫిరంగులతో కోటను ధ్వంసం చేసి గ్రామంలోకి చొరబడ్డారు. ఈ యుద్ధంలో అనేకమంది గ్రామస్తులు,సైనికులు మృతిచెందారు. తెల్లవారి చేతుల్లో చనిపోవడం కన్నా బావిలోకి దూకి చనిపోవడం మేలని అనేకమంది గ్రామస్తులు గిడ్డన్న బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. యుద్ధంలో బతికి బయటపడిన గ్రామపెద్దలను ఊరివాకిలికి ఉరితీశారు. నేటికీ గ్రామంలో కోట,బావి,ఊరువాకిలి చారిత్రక సాక్ష్యంగా ఉన్నాయి. ముత్తుకూరు గౌడప్ప సేవలను గుర్తించి గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

2లో

### తెర్నేకల్ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలి

**: తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్**

తెర్నేకల్ గ్రామంలో స్వతంత్ర పోరాట సమయంలో ఉన్న ఊరువాకిలి,కోట,బావిలు నేటికీ ఉన్నాయని కావున తెర్నేకల్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలి.





## మంత్రాలయంలో..

## ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర నది..!

- 33 గేట్లు ఎత్తివేత
- 1,80,000 క్యూసెక్కుల నీరు విడుదల
- వరద నీటిలో మునిగిన తాత్కాలిక షెడ్లు
- నీట మునిగిన మోటర్లు
- నదీ ప్రవాహాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ



**మంత్రాలయం,ఆగస్టు 10,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఆనుకొని ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది.కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాం పూర్తిస్థాయిలో నిండింది.తద్వారా టిబి డ్యాం అధికారులు 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఇందులో 28 గేట్లు 4 అడుగల ఎత్తువరకు,5 గేట్లను 1 అడుగు ఎత్తువరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం నదిలో సుమారు 1,80,000 క్యూసె క్కుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో మెట్లకు ఆనుకొని నది నీరు ప్రవహిస్తోంది.నదిలో నీరు అధిక మొత్తంలో ప్రవహిస్తుండడంతో శ్రీమఠం అధికారులు మహిళా భక్తులు దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు నీట మునిగాయి.భక్తులు ఎవరూ నదిలోకి వెళ్ళకుండా ఉండడానికి అధికారులు చర్యలు చేపట్టారు.శ్రీమఠం అధికారులు, పోలీసులు, రెవిన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితర అధికారులు భక్తులు,ప్రజలు నదిలోకి వెళ్ళకుండా ఉండేందుకు బారికేడ్లుఏర్పాటు చేశారు.తుంగభద్ర నది సమీపంలో ఉన్న గంగమ్మ దేవాలయం చుట్టూ ఈ వరద నీరు ప్రవహిస్తోంది. తుంగభద్ర నదిలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వరద నీటిని ఆర్‌డిఓ రామకృ ష్ణారెడ్డి పరిశీలించారు.నదీతీరంలో పగడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తుంగభద్ర నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదీతీర గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ముఖ్యంగా కౌతాళం,కోసిగి,మంత్రాలయం,నందవరం మండలాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మేళిగనూరు, గుడికంబాల, అగసనూరు, సాతనూరు, టి.నారాయణపుర ం,కాచాపురం,రాంపురం,మాధవరం,చెట్నహళ్ళి,మంత్రాలయం ,నదీ కైరవాడి,నాగలదిన్నె తదితర గ్రామాల ప్రజలను నదీతీరంలోకి వెళ్ళకుండా చర్యలుతీసుకున్నారు.తుంగభద్ర నదీతీరంలోని ఆయా గ్రామాల్లో వరదల నీటి ఉధృతికి మోటర్లు నీట మునిగాయి.తద్వారా రైతులు,ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులు తెలియజేసే సలహాలు పాటించాలని అధికారులు కోరారు.గ్రామాల్లో ఎటువంటి ఆస్థి, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని ఆర్‌డిఓ అధికారులకు సూచించారు.

## నల్లమల్ల నుడుమ జాలువారుతున్న కృష్ణమ్మ..

**10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2,77,540 క్యూసేక్కుల నీటిని సాగర్ జలశయంకు తరలిపు**



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు10,ప్రభాతవార్త :** నల్లమల్ల నడుమ కృష్ణమ్మ పొంగిపోర్లుతూ బిరబిరసాగూతూ నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో శ్రీశైలం జలశయం ఇంజనీర్లు అప్రమత్తంతో క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2,77,540 క్యూసేక్కుల నీటిని సాగర్ జలశయంకు తరలిస్తున్నారు.కాగా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వయర్ నీటితో తోనికిసులాడుతుంది.అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది.శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 1,91,179 క్యూసేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,964 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 1,56,766 క్యూసేక్కుల నీరు, మొత్తం 3,77,909 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ బుదువారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.9572 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విద్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,091 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం డ్యాంకు ఇదే క్రమంలో వరద ప్రవాహం చేరుతుంటే జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తున పెంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది.



## అంబరాన్నంటిన సంబరాలు

**కర్నూలు విద్య, ఆగష్టు 10, ప్రభాతవార్తః** స్థానిక ఎన్ఆర్ పేట శ్రీలక్ష్మి పాఠశాలలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా 1400 మంది విద్యార్థులతో ఎన్ఆర్ పేట, మున్సిపల్ అఫీసు, ఎస్‌బిఐ, పాత కంట్రోల్ రూం, కోల్స్ కళాశాల, కొండారెడ్డి బురుజు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు, నినాదాలతో దారిపొడువునా ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతమాత, గాంధీజీ, నెహ్రు, అంబేద్కర్ మొదలుకొని జాన్సీలక్ష్మిభాయి, బేగం హజరత్ మహల్, గోవిందవల్లభపంత్ వంటి 18 మంది స్వాతంత్ర్యవీరుల వేషధారణలతో విద్యార్థులు ఈర్యాలీకి ప్రధాన అకర్షణగా నిలిచారు. ఎన్‌సిసి విద్యార్థులు ర్యాలీ ముందుభాగంలో నిలిచి అందరిని నడిపించారు. ర్యాలీ నిర్వహణకు పోలీస్ బృందం ఏ అటంకాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నందుకు పోలీస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జగనన్న గోరుముద్ద పథకాన్ని తప్పక అమలు చేయాలి : జిల్లా కలెక్టర్

- మెనూ ప్రకారం జగనన్న గోరుముద్ద పథకాన్ని తప్పక అమలు చేయాలి : జిల్లా కలెక్టర్
- గోరంట్లలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**కోడుమూరు,ఆగష్టు 10, ప్రభాతవార్త :** జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం జగనన్న గోరుముద్ద పథకాన్ని తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ పి.కోటేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీ-విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.కలెక్టర్ నేల పైన కూర్చొని విద్యార్థులతోపిచ్చాపాటి మాట్లాడుతూ భోజనం ఆరగించారు.. ఈ సందర్భంగా ముందుగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది.

ఆహార పదార్థాలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ చాలా చక్కగా వండారని వంట మనుషలను మెచ్చుకున్నారు. రోజు ఇలాగే చేస్తే పిల్లలకు పండుగలా ఉంటుందన్నారు.ఆహార పదార్థాలను చూస్తే తినాలనిపిస్తున్నదనిపేర్కొంటూనే తాను కూడా ఇక్కడే భోజనం చేస్తానని కలెక్టర్ చెప్పారు.చెప్పినట్లుగానే



ఆయన విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.భోజనం చేసే సమయంలో పప్పులో కారం ఎక్కువైందా, తక్కువైందా అనిజిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు విద్యార్థులను అడిగారు. ఇలాగే ఉండాలంటూ విద్యార్థులు సమాధానమిచ్చారు. శ్రావణ మాసం కదా గుడ్డు ఎంతమంది తినడం లేదంటూ కూడా కలెక్టర్ విద్యార్థులను అడగడం జరిగింది.అలాగే పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల పేర్లు, వారి విద్యా బోధన గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా చదువును మాత్రం ఆపవద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల బంగారుభవిష్యత్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను విద్యకోస ం ఖర్చుపెడుతున్నాయని కలెక్టర్ చెప్పారు. ఇంగ్లీష్ మీడియం కూడా తీసుకొచ్చి విద్యారంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందనికాబట్టి అందుకు అనుగుణంగా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రాంగణంలో వాటర్ ట్యాప్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని పాఠశాల హెచ్‌ఎం వీరేశప్పను కలెక్టర్ ఆదేశించారు.తరగతి గదుల నిర్మాణానికి ఇబ్బందిగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్‌ను పాఠశాల ఆవరణం నుంచి తొలగించాలని హెచ్‌ఎం వీరేశప్ప కలెక్టర్‌ను కోరారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్,తహసీల్దార్ ఏ.శేషఫణి, ఎంఈవో జి.అనంతయ్య, గ్రామ సర్పంచ్‌సద్దల బాలకృష్ణ, ఆర్ డబ్ల్యూఎస్‌ఏఈ ప్రసాద్, మండల సర్వేయర్ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరేశప్ప, వి ఆర్ వో లు ఎల్లప్ప, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో హుండి లెక్కింపు

**మహానంది, ఆగష్టు 10, ప్రభాతవార్తః** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ఉభయదేవాలయాల హుండి లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆలయ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో హుండి లెకి ంపుచేశారు. ఉభయదేవాలయాల నుంచి వచ్చిన ఆదాయంరూ.32,44,655లు, అన్నదానం నుంచి రూ.78,061 లు, గోసంరక్షణ నుంచి రూ.26,141లు మొత్తం కలిపి రూ.33,48,857లు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఒ మధు, గ్రుప్ టెంపుల్ ఇఒ నాగప్రసాద్ పర్యవేక్షులుగా వచ్చారు. ధర్మకర్తలు గంగిశెట్టి మల్లిఖార్జున, వీరభద్రుడు, సుమారు 90 దత్తసాయి సేవకులు స్వచ్ఛందంగా హుండిలెక్కింపులో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెలుగోడు మండలంలో.. జాయింట్ కలెక్టర్ తనిఖీలు

**వెలుగోడు,ఆగష్టు 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు, బోయరేవుల గ్రామాలలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డిమౌర్య బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె సచివాలయం పరిధిలోని రికార్డులను పరిశీలించి, ఓటి.యస్.ఎంత శాతం పూర్తి చేశారని, ఇంకా మిగిలిన దానిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వెలుగోడు జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ళను కాలనీ లేఔట్లను పరిశీలించారు.సర్వే నెంబర్ల పక్కన గతంలో కొంత మంది కోర్టులో కేసు వేయడం జరిగిందని అందులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పున వచ్చినట్లు సర్వేయర్ తెలుపగా తీర్పు జడ్జిమెంట్ కాపీలను తనకు ఇవ్వాలని, కాలనీ నందు గుడిసెలు వేసుకున్న చెంచులకు ఇళ్ళ స్థలాలు కేటాయిం చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వారికి జాబ్ కార్డులు అందజేయాలని యం.పి.డి.ఓ.ను ఆదేశించారు. యం.పి.డి.ఓ. అమా నుల్లా, తహసిల్దార్ మహ్మద్‌రఫీ, ఈఓఆర్డీ వెంకటరెడ్డి, సచివాయల సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు -పత్తికొండ ఎమ్మెల్యే



**వెల్దుర్తి, ఆగస్టు10, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రామళ్లకోట రోడ్డులో గ్రామసచివాలయం-1 ప్రక్కన రూ. 21.80 లక్షలు ఎంఎన్ఆర్ఇజియస్ నిధులతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం-1 నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్రవైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, జెడిప వరలక్ష్మి, ఏడిఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, ఏఓ అక్బర్‌బాష, గ్రామసర్పంచ్ శైలజ దేవరాజ్, జడ్పీటిసి సుంకన్న, మండల వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. వ్యవసాయశాఖ తరపున ఎమ్మెల్యేకు పూలబొకె అందించి వేదపండితుల మంత్రోచ్ఛరణతో స్వాగతం పలికారు. ఆర్‌బికెలో పూజా కార్యక్రమాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిపించారు. వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను ఎమ్మెల్యే శ్రీదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతుల ప్రభుత వ్యమన్నారు. ప్రతి ఏటా రైతుభరోసా కింద నగదును ఇస్తూ సబ్సిడిపై ఎరువులు, విత్తనాలు, పిచికారి మందులు, పరికరాలు, వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు. రైతులకు ట్రాక్టర్లను సైతం ఇచ్చామన్నారు. పంటనష్టపరిహారం సైతం ఇస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో రైతులకు మరిన్ని సంక్షేమపథకాలు అందించనున్నామన్నారు. గిట్టుబాటుధర కలి ్పంచి, పండించిన పంటలను భద్రపరిచేందుకు గిడ్డంగులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అశోక్‌వర్ధనరెడ్డి, తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ సుబ్బారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, ఏఓ అక్బర్‌బాష, గ్రామసర్పంచ్ శైలజ, జడ్పీటిసి సుంకన్న, వైకాపా నాయకులు బొమ్మన రఘురెడ్డి, ఎస్.బోయినపల్లి సర్పంగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్ అనిల్‌రెడ్డి, వెంకటనాయుడు, జి.యస్. ఆరిఫ్, దేవరాజ్, డేవిడ్, ఏఇఓ విలసిత, ఎంపిఇఓలు రమాదేవి, రఫియా, విపిఏలు ప్రమీలారెడ్డి, శైలజ, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీదేవి**

వెల్దుర్తి పట్టణంలోని ఇందిరాగాంధినగర్‌లో ఇటీవల వైకాపా కార్యకర్త రాజ్‌కుమార్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకటనాయుడుతో కలిసి రాజ్‌కుమార్ ఇంటికి వెళ్లి అతని భార్య, పిల్లలను పలకరించి వారికి ధైర్యం చెప్పారు. ఏ కష్టమొచ్చినా తన ఇంటి తలుపులు తెరచి ఉంటాయని మరవ వద్దన్నారు. అన్ని విధాలుగా పార్టీ తరపున అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థికసహాయాన్ని త్వరలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## తెల్లదొరలపై తిరుగుబాటు చేసిన తెర్నేకల్ గ్రామస్తులు

**గౌడప్ప పేరుపై సేవా కార్యక్రమాలు :**

**ముత్తుకూరు గౌడప్ప కమిటీ వ్యవస్థాపకుడు సత్యన్న(సీనియర్ జర్నలిస్టు)**

1801లోనే భూమి శిస్తుకు వ్యతిరేకంగా తెర్నేకల్ గ్రామస్తులు పోరాటం చేశారని ప్రజల్లో పోరాట స్ఫూర్తి నింపిన గౌడప్ప పేరుపై సేవా కార్యక్రమాలు చేస్తునా ్నం. మా ఊరి పోరాటాన్ని పుస్తకాల్లోని పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వం కూడ ముత్తుకూరు గౌడప్ప సేవలను దేశమంతా విస్తరించేలా చర్యలు తీసుకోవాలి.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి





**కోడుమూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కోడుమూరుకు చెందిన సాయి ప్రకాష్ (23) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలోమృతి చెందాడు. పట్టణ శివారులోని ఎస్ సి బాలుర వసతి గృహం వెనుక ఉన్న నర్సప్ప బావిలో బుధవారం ఉదయం ఆ యువకుడు శవమై తేలాడు. బావిలో శవం తేలుతున్నవిషయాన్ని తలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని బావిలోంచి బయటు తీసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బంధువులు ఆస్పత్రికి వచ్చి గుర్తుపట్టేంతవరకు ఆ యువకుడి శవం ఎవరిదో తెలియరాలేదు. కనిపించకుండా పోయిన సాయి ప్రకాష్ కోసం పట్టణానికి చెందిన పినతల్లి ఉష, బంధువులు రెండు రోజులుగా వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలోనర్సప్ప బావిలో యువకుడి శవం లభ్యమైన విషయం తెలుసుకొని అనుమానం వచ్చిన బంధువులుప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదిలో ఉంచిన యువకుడి శవాన్ని చూసి అతడు సాయిప్రకాష్‌గా గుర్తించారు. సాయి ప్రకాష్ మృతిపై పినతల్లి ఉష అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలాఉండగా కర్నాటక రాష్ట్రంలోని కొప్పల్ జిల్లా బసవన్న క్యాంప్ గ్రామానికి చెందిన విజయలక్ష్మి, బసవరాజు దంపతులకు (సాయిప్రకాష్, రవి) ఇద్దరు కుమారులు సంతానం. పెద్దవాడైన సాయి ప్రకాష్‌ను చిన్నప్పట్టి నుంచి కోడుమూరులో నివాసముంటున్న పినతల్లి గాండ్ల ఉష పెంచుకుంటున్నది. డిగ్రీ వరకు చదువుకున్న సాయిప్రకాష్ జీవనోపాధి కోసం కర్నూలులోని ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో మొహరం వేడుకలలో భాగంగా పెద్దసరిగెత్తులో పాల్గొనేందుకు సోమవారం రాత్రి సాయి ప్రకాష్ఇంటి నుంచి బయటకు వెళ్లాడు . అలా బయటకు వెళ్ళిన సాయిప్రకాష్ మరుసటి రోజు ఉదయానికి కూడా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో పినతల్లి ఉష బంధువులతో కలిసిన సాయిప్రకాష్ కోసం వెతికింది. అయినా అతని ఆచూకీ తెలియరాలేదు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక నర్సప్ప బావిలో యువకుడి శవం లభ్యమైనవిషయం పట్టణమంతా చర్చనీయాంశమైంది. ఇదే విషయాన్ని తెలుసుకున్న ఉష, బంధువులు అనుమానంపై ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించి చూసి గుర్తు పట్టారు. అక్క కుమారుడిని అల్లారు ముద్దుగాపెంచుకున్న పినతల్లి ఉష బావిలో శవమై తేలిన సాయి ప్రకాష్ మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించింది. సాయి ప్రకాష్ అనుమానాస్పద మృతితో పినతల్లితో పాటు బంధువులు శోకసంద్రంలో మునిగారు. కాగా పినతల్లి ఉష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచితంగా పశువులకు వైద్యం

**పత్తికొండ, ఆగస్టు10, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం పందికోన గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో పశువుల సంరక్షణశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులను ఆరోగ్యంగా చూసుకోవాలని పాడి రైతులకు ఏడీ రవిప్రకాష్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన తెలియజేశారు. గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు వర్షాకాలంలో ఎక్కువ తడిసి మేత తిని ఆ మేత వల్ల పారుడు రోగం వస్తుందని ఇలాంతి రోగాలు రాకుండా కాపాడాల్సిన బాధ్యత పాడి రైతుల పై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశువులకు షెడ్లు ఏర్పాటుచేసి షెడ్లలో ఉంచాలని ఆయన అన్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి పాడి రైతు ఇలాంటి సదస్సుల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువైద్యాధికారి లక్ష్మన్న, ఎల్.ఎస్.ఏ. శివప్రసాద్, పులికొండ శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకాయపల్లె ఎల్లమ్మ హుండి లెక్కింపు

**కర్నూలురూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి హుండి లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. అమ్మవారి హుండి లెక్కించగా వచ్చిన మొత్తం రూ. 9,67,020లుగా ఆలయ ఈవో సీతారామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీనివాసులు మరియు బ్యాంకు సిబ్బంది, తాలుకా పోలీస్ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది సాయి కుమార్, ఆలయ పూజారులు చిన్నయ్య, నారాయణ, వెల్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**కర్నూలురూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం సచివాలయంలో కర్నూలు మండల ఎంపిడివో అదయ్య, కర్నూలు మండల ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డిలు వలంటీర్లతో, సచివాలయ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాట్లాడుతూ జగనన్న లేఔట్ కాలనీలలో పునాదులు తీసుకోని లబ్దిదారులు ఇంకా ఎవరైనా ఉంటే పునాదులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన గ్రామ వలంటీర్లను, సచివాలయ సిబ్బందికి సూచించారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను వలంటీర్లు ఎప్పటికప్పుడే ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అదే విధంగా ఎంపిడివో చెత్త నుంచి సంపదను సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే గ్రామంలో జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గార్గేయపురం పంచాయతీ అధికారి రవిచరణ్, గార్గేయపురం వైసీపీ సీనియర్ నాయకులు ఏసేపు, సురేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకముపై దృష్టిసారించండి

**కోవెలకుంట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** సబ్ డివిజన్ వ్యాప్తంగా వర్షాలు అనుకూలించాయని ఈ కాలంలో పండ్ల మొక్కలు నాటడముపై దృష్టిసారించాలని ఉపాది ఎపిఓ శ్రీవిద్య కోరారు. బుదవారము స్థానిక మహాత్మాగాంధీజీ జాతీయ ఉపాది హామీ పథకము కార్యాలయంలో ఎపి శ్రీవిద్య ఫీల్డుఅసిసెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ఈసి అబ్దుల్లా, టిఎ జయబారత్‌రెడ్డిపాల్గొన్నారు. ఈసందర్భముగా ఎపి మాట్లాడుతూ కూలీలకు ఉపాది చూపడానికి ఏర్పాట్లు చేసిన జాతీయ ఉపాది హామీ పథకములో కూలీలకు పని కల్పిస్తునే పండ్ల తోటల పెంపకానికి ప్రత్యేక శ్రద్ద చూపాలని చెప్పారు.

## ఘనంగా యుటియఫ్ అవిర్భావ దినోత్సవము



**కోవెలకుంట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ యూనియన్ అవిర్భావ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా యేనియన్ జిల్లా కార్యదర్శి బాబాపకృద్దీన్ ఉపాధ్యాయులతో కలిసి యునియన్ జెండాను అవిస్కరించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ యుటియఫ్ యూపియన్ నిత్యము సమస్యల పరిస్కారమునకు శ్రమిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో యూటియఫ్ నాయకులు వెంకటయ్య, నబిరసూల్, కిరణ్‌కుమారు, రహ్మతుల్లా, పుల్లయ్య, అనీల్, విజయ్, వుశేని చెన్నూపాటి లక్ష్మిమయ్య, దాచురిరామిరెడ్డి అప్పారివెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అజాదిక అమృతమహోత్సవాలలో భాగంగా భారీర్యాలీ

**పగిద్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిద్యాలలో బుధవారం అజాదిక అమృతమహోత్స వాల్లో భాగంగా భారీర్యాలీ నిర్వహించారు. పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటరమణ, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, ఎంపిఎం శ్రీనివాసులు, సిసిలు మండల సమాఖ్య ప్రతినిధులు ఏరియా కోఆర్డినేటర్‌కల్పలత, స్పెషల్ అఫీసర్, అద్దాకుల శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు, అయా శాఖల అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడికి భూమి పూజ



**క్రిష్ణగిరి, ఆగస్టు10, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ బుధవారం భూమి పూజ చేశారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలు చదువుచుండగా గ్రామపెద్దలు, స్త్రీలు పసుపు కుంకుమ కాయ కర్పూరలతో వివిధ రకాలతో పుష్పాలతో స్వామి వారిని పూజించి భూమి పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంగాటి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామి గుడిని మొత్తం రాయితో నిర్మాణంను చేపట్టనున్నట్లు పెర్కొన్నారు.

**ముఖ్యమంత్రికి పాలాభిషేకం:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విగ్రహానికి 1998 డి.యస్.సి లో క్వాలిపై ఉద్యోగం పొందిన గ్రీన్‌రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో పాలాభిషేకం చేశారు. తమ పోరాటాన్ని గుర్తించి తమకు న్యాయం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు సర్వేశ్వరి, బాలమిన్నెల్లా, శేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెలిగనూరు వద్ద కాలువ నిర్మాణం చేపట్టాలి

**కౌతాళం, ఆగస్టు10, ప్రభాతవార్త ;** కళ్ల ముందు లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తున్నా మెలిగనూరు వదర కాలువ గుర్తుకు రాకపోవడం విడ్డూరకరంగా ఉందని రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు వాపోయారు. ఈ మేరకు బుధవారం వారు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఎప్పటి నుండో కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్న మెలిగనూరు వరద కాలువ నిర్మాణం చేయాలని కోరుతూ రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కౌతాళం మండలంలో బైకు యాత్ర చేపట్టారు. కుప్పగల్ మీదుగా ఎరిగేరి, రాజనగరం, కౌతాళం, బండగుంట, సులేకేరి, మదిరె, కాత్రికి, నదిచాగి మీదుగా మెలిగనూరు చేరుకుని తిరిగి కౌతాళం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనలో ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొని మాట్లాడారు. పైన కురుస్తున్న వర్షాలకు గత 20 రోజులుగా తుంగభద్రలో రోజు దాదాపు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తుందని, దనీఇని టీఎంసీలలో చెప్పాలంటే ప్రతిరోజు 18 టీఎంసీల నీరు వరద రూపంలో కిందికి వెళ్తున్నాయన్నారు. ఇలా ఇప్పటివరకు సుమారు 300 టీఎంసీలకు పైగా కిందికి వెళ్లాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం సుంకేసుల బ్యారేజీ నుంచి ప్రతి సంవత్సరం కేవలం 30 టీఎంసీల నీటిని మాత్రమే కిందికి ఇవ్వాలని, ఈ పరిమితి ఎప్పుడో దాటిపోయి అదనంగా 10 రెట్లు ఎక్కువగా నీటిని ఇచ్చామన్నారు. ఒక్కరోజులో దాదాపు 2 లక్షల ఎకరాలకు సరిపోయే నీరు వరద రూపంలో పోతున్నా కనీసం ఆ నీటిని చెరువులు, కుంటలకు మళ్లించే ఆలోచన ఎవరూ చేయడం లేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరద జలాలపై ఆధారపడి జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రయత్నం చేశారని, ఈ వరద కాలువ ప్రస్తావన అప్పటి నుంచి ఉందన్నారు. ఇప్పటికైనా వరద కాలువల నిర్మాణాలు చేపట్టి నీటిని నిల్వ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం కౌతాళం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు రవివర్మ, అనిల్, శాంతరాజు, నాగేష , డీఎస్ఎఫ్ నాయకులు రాజు, బాలు, సద్దాం, గిడ్డయ్య, రాజు, సీమ విద్యార్థి సంఘం నాయకులు వెంకటేష్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు నిజంకాదు

**పత్తికొండ, ఆగస్టు10, ప్రభాతవార్త:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ పై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు నిజమైనవికావని అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప తెలిపినట్లు మాదాసు, మాదారు కురవ సంఘం రాష్ట్ర నాయకులు సోమలింగడు, బ్రహ్మయ్య, లాలప్పలు తెలిపారు. పత్తికొండ పట్టణంలో మాదాసు, మాదారు కురువ సంఘం సభ్యులు ఆర్టీసీ బస్టాండ్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల మండపం వద్ద బాణసంచా కాల్చి గోరంట్ల మాధవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఒరిజినల్ కాదని అనంతపురం జిల్లా ఎస్పీ నిర్ధారించడంతో మాదాసు, మాదారు కురువ సంఘం ఆధ్వర్యంలో ఎంపి గోరంట్ల మాధవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఇలాంటివి సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. సామాజిక కుటుంబంలో పుట్టి ఎంపిగా ప్రజలతో ఎంపికైన వ్యక్తిని అవమానపరుస్తున్న వ్యక్తుల పై విచారణచేసి ఇలాంటి వ్యక్తుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజులో మాదాసు, మాదారు కురువ సంఘం సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల వారి కోసం చట్టసభల్లో ఆయన ఎంతో పోరాటం చేస్తున్నరన్నారు. ఒక ప్రజాప్రతినిధిని సోషల్ మీడియాలో వైరల్ చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫేక్ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేసిన వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లాలప్ప, బొంబాయి సుధాకర్, మంకీ లక్ష్మన్న, పుచ్చకాలమాడ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు న్యాయసేవల గురించి తెలుసుకోవాలి



**ఆదోనిలీగల్, ఆగస్టు10, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరు న్యాయసేవల గురించి తెలుసుకోవాలని ప్యానెల్ న్యాయవాదులు బి.వీరేష , విశ్వనాథ్ సూచించారు. ఈ మేరకు బుధవారం డోర్ టూ డోర్ క్యాంప్ నిర్వహించారు. ఆజాదిక అమృత్ మహోత్స వాల్లో భాగంగా ఆదోని పట్టణంలో న్యాయవాదులు అండ్ కోర్టు సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు. న్యాయాధికార సేవా సంస్థ ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి మండల న్యాయసేవ అధికార సంఘం అధ్యక్షులు జి.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కరపత్రాల పంపిణీ చేశారు. వారు న్యాయసేవల గురించి అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ప్రతిఒక్కరు న్యాయసేవల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రజలు కొన్ని హక్కులను కలిగి ఉంటారని, ఆ హక్కుల న్యాయపరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది మేరీ, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలి

**కొత్తపల్లె, ఆగస్టు10, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కొత్తపల్లె గాంధీ చౌక్ నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, ప్రభాకర్‌లు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ఆమోదించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపడతామని వారన్నారు. అలాగే చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు పూలమాలవేసి అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, నాగన్న, దేవన్న, రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను సాధిస్తాం-ఎమ్మార్పీఎస్

**అవుకు, ఆగస్టు10, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మండల రెవెన్యూ అధికారికి మెమొరాండంను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్‌చార్జ్ బాలరాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శీతకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆయన ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట టెంట్లు వేసుకుని జూలై 20వ తేది నుంచి సుమారు 18రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. అదే విధంగా అవుకు పట్టణ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ పార్టీలు నిరసనలు తెలియజేస్తూ పలు గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో ఎమ్మార్పీఎస్ ఆఫీస్ నుంచి అవుకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సాత్రి రామచంద్రుడు ఆధ్వర్యంలో పట్టణంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవుకు మండల మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్‌చార్జ్ సాత్రి బాలరాజు, కో ఇన్‌చార్జ్ సబ్బుగాళ్ల మద్దిలేటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఘనంగా పీర్ల స్వాముల నిమజ్జన వేడుకలు ..'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల స్వాముల నిమజ్జనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా మొహర్రం వేడుకల్లో బాగంగా పీర్ల స్వాములకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు చిన్న సరిగెత్తు, పెద్ద సరిగెత్తు వేడుకల్లో బాగంగా పీర్ల స్వాముల ఊరేగింపు వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు విచిత్ర వేషాధారణలతో పట్టణంలో సందడి చేశారు. నిమజ్జనంలో బాగంగా పీర్ల స్వాములను చావిడి వద్ద నుండి మేళతాలాలు, డప్పు వాయిద్యాల మధ్య గ్రామ సమీపంలోని బావి వద్దకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులు పీర్లస్వాములకు నువ్వుల ఉండలను సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం జలదివాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో పీర్లను పెట్టెల్లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 'వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీస్ భారీ ర్యాలీ'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు, మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి ఇరిక మాను నాగేశ్వరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఉన్నతపాఠశాల నుండి అర్‌టిసి బస్టాండు, ఎస్సీ కాలనీ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు సాంబశివుడు, రమేష్, సురేష్, కుళ్లాయప్ప, మారెన్న రామచంద్రుడు, దస్తగిరి, పుల్లయ్య, అంజి, శీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎపీఓగా వసుధ బాధ్యతలు స్వీకరణ

**బండిఆత్మకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలం మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామి పథకం అసిస్టెంట్ ప్రోగ్రాం అఫీసర్‌గా వసుధ బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా కల్లూరు మండలం నుంచి బదిలీపై బండిఆత్మకూరు మండలానికి వచ్చారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఉపాధికూలికి పనికల్పించేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఉపాధి పనుల్లో అవకతవకలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఆమె ఈసందర ్బంగా తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిసు ్తన్న ఎపీఓ రామేశ్వరమ్మ బదిలీపై గూడురు మండలానికి వెళ్లారు.

## అజాది కా అమృత్ మహోత్సవం ర్యాలీ

**కొలిమిగుండ్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త :** మండలంలోని బెలుంగుహల ఆవరణంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అజాది కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. బెలుం గ్రామ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు బెలుంగుహల సిబ్బంది, అల్ట్రాటెక్ పరిశ్రమ ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

## విద్యార్థుల్లో కథలు చెప్పే అలవాటును పెంపొందించాలి

**నంద్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్తః** చిన్నప్పటి నుంచి చదువుతో పాటు కథలు చెపే ్ప అలవాటు అలవర్చుకుంటే జీవితంలో అటుపోట్లకు తట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కళారాధన ప్రధాన కార్యదర్శి డా. రవికృష్ణ, ప్రసాద్, రంగనాథ్, రామచంద్రలు పేర్కొన్నారు. బుధవారం కళారాధన అధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను పురస్కరించుకొని అజాదీకా అమృత్ మహోత్స వంలో భాగంగా కథచెబుతా వింటారా అనే పోటీలను నిర్వహించారు. పూర ్వకాలం అమ్మమ్మలు, తాతయ్యలు చెపే ్పకథలు శ్రద్దగా వింటూ మంచిచేడులను గ్రహించేవారని పేర్కొన్నారు. సీనియర్ విభాగంలో హిందీ, తెలుగు, ఆంగ్లం బాషల్లో కథచెప్పే పోటీలను నిర్వహించారు. ఈపోటీలకు శేషఫణి, మంజుల, అన్నయ్య, ఉశేనమియా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణి చేశారు. గురువారం పద్యపఠనం, సంస్కృత శ్లోకాల పోటీలు, ఏకపాత్రాభినయం, మైమ్, మిమిక్రి, లఘునాటక పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

**– పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి**

**– పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు డిమాండ్**

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 10, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్ధులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర ్బంగా ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు సంవత ్సరాలు గడిచిందని అయినా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల గోడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. హాస్టళ్ళకు సన్నబియ్యం సరఫరా చేస్తామని, సౌకర్యాలు మెరుగుపరుస్తామని ఇచ్చిన హామీ ఎండమావిగానే మిగిలిందన్నారు. 2018లో హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.1050లు, కళాశాల హాస్టల్ విద్యార్ధులకు రూ.1200లకు మెస్‌చార్జీలు పెంచారని కాస్మొటిక్ చార్జీలు నెలకు బాలురకు రూ.155లు బాలికలకు రూ.160లు పెంచారన్నారు. గడిచిన ఐదుసంవత ్సరాల్లో మార్కెట్‌లో ధరలు విపరీతంగా పెరిగాయని హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ ధరలు ఒకపైసా కూడ పెంచలేదని విద్యార్థులు అర్థాలికతో అలమటిసు ్తన్నార న్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎంపీల అలవెన్ ్సలు మాత్రం పెంచుకుటూ పేద విద్యార్థుల సంక్షేమం గాలికివదిలేయడం దారుణమన్నారు. హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేక అద్దెభవనాల్లో ఉండడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, నవీన్, నాయకులు వినోద్, తమీమ్, పార్థు, ప్రణయ్, వికాస్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లిస్తావా.. గద్దె దిగిపోతావా

**– ఎస్టీయు అధ్వర్యంలో జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద నిరసన**

**నంద్యాల విద్య, ఆగస్టు 10, ప్రభాతవార్తః** సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమనే రీతిలో ఈప్రభుత్వం వ్యవహరిసు ్తందని కొన్ని కోట్ల రూపాయలను ఉదో ్యగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సి న బకాయిలను వేరేదానికి మళ్లించి ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యగా పాల్పడుతున్న ఈప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టేరోజు దగ్గరలోనే ఉందని రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా డిటిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జిల్లా అధ ్యక్షులు అజాంబేగ్, కార్యదర్శి మౌలాలిల అధ్వర ్యంలో చేపట్టారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలకు మాటతప్పావు, మడమతిప్పావు అని ఆరోపించారు. కోట్లాది రూపాయల బకాయిలు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇవ్వకుండా వారి మానసిక క్షోభకు, మనోవేధనకు గురవుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు ఖరు ్చల కోసం పిల్లల చదువులకు, వైద్యఖరు ్చలకు దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్‌ను మాత్రం దారిమల్లించారన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో విద్యాబోధన గురించి ఏ అధికారి అయినా ప్రశ్నిస్తున్నారా పాఠశాలలు తెరిచి 40 రోజులు అయినప్పటికి కేవలం యాప్‌లపైనే ఉపాధ్యాయులను వత్తిడిచేయడం సమంజసం కాదన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రస్థాయిలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇగ్బాల్, రాష్ట్ర అదనపు కార్యదర్శి జివిఎస్ ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌నాయక్, చెన్నపురెడ్డి, అమీర్, శ్రీనివాసరావు, రామిరెడ్డి, నరసింహారావు, మాజీ కార్యదర్శి సుబ్బరాయుడుతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

## సమాజంలో హెచ్ఐవి బాధితులపై వివక్షచూపకూడదు

**– బాధితుల మధ్య పుట్టినరోజు వేడుకలు**

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 10, ప్రభాతవార్తః** స్థానిక నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీ, రూరల్ ఎడ్యూకేషన్ అండ్ పరివర్తన లైఫ్ హోలిస్టిక్ కేర్ అఫ్ ది హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ సెంటర్ నందు హెచ్ఐవి పెషెంట్ పిల్లల మధ్యన నంద్యాల బిజెపి పార్లమెంట్ మహిళా మోర్చ అధ్యక్షురాలు శిలా ్ప శ్రీజ్యోతి రెడ్డి తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట ్లాడుతూ హెచ్ఐవి బాధితుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పిల్లలకు ధైర్యం చెప్పి వారికి ఉల్లాసాన్ని, ఉత్సా హాన్ని పెంపొందిస్తు అందరికి ఆదర్శంగా నిలిచారు. ఇలా సేవలు చేసే సంస్థలకు ప్రజలు ఎంతో మంది ఎనో ్నసందర్భాల్లో ఖర్చులు చేసు ్తంటారు. ఇలాంటి హెచ్ఐవి పెషెంట్లకు వస్తురూపేణ, ధనరూపేన, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహబూబ్‌బాష, చర్చిఫాదర్ జ్ఞానప్రకాష్, లెక్చరర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధార్ సీడింగ్‌పై అవగాహన సదస్సు

**బండిఆత్మకూరు, ఆగస్టు 10, ప్రభాతవార్తః** మండలంలోని బిఎల్ఓలందరికి తహశీల్దార్ ఉమరాణి అధార్ సీడింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటుకార్డు కలిగిన వారందరికి 6బి ఫారం గురించి తెలిజేసి వారి వద్ద నుంచి అధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్కు, పాన్‌కార్డు, ఎన్ఆర్ఇజిఎస్ జాబ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు వీటిలో ఏదైనా కార్డునంబరు తీసుకొని గరుడయాప్‌లో అప్‌లోడ్ చేయాలని బిఎల్ఓలకు తహశీల్దార్ ఉమరాణి తెలియజేశారు. ఈకార్యక్రమం ద్వారా నకిలీ ఓటుకార్డు కలిగిన వారందరిని తొలగించవచ్చన్నారు. మండలంలోని ప్రజలందరు సహకరించాలని ఆమె కోరారు. మండలంలోని ఏ వాలంటరి కూడ ఈ అధార్‌కార్డు సీడింగ్‌లో పాల్గొనరాదని పాల్గొన్నట్లు ఏవరైనా ఫిర్యాదుచేసే ్త వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దా ్దర్ హరిత, గ్రామ విఆర్ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంటులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి అధ్వర్యంలో బైక్‌యాత్ర

నంద్యాల విద్య, ఆగస్టు 10, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా కేంద్రంలోని బిజెవైఎం అధ్వర ్యంలో యువసంఘర్షణ బైక్‌యాత్రను నేడు నిర్వహిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు ఫిరంగి బ్రహ్మయ్య అచారి తెలిపారు. రా ష్ట్ర బిజెవైఎం అధ్యక్షులు సురేంద్రమోహన్ అధ్వర ్యంలో ఈబైక్‌యాత్ర ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలోపార్టీ పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం ఇసు ్తన్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు ప్రధానమంత్రి మోధీ దేశ హోమంత్రి అమిత్‌షా అధ్వర్యంలో పార్టీ ముందుకు సాగేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు ఆయన తెలిపారు. బైక్‌ర్యాలీ నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి గవర్నమెంట్ అసుపత్రి, టెక్కె, శ్రీనివాససెంటర్, ఫరూక్‌నగర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాససెంటర్‌లో మీటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ నాయకులు, కార్యకర ్తలు అధిక సంఖ్యలో పాల్గొని బైక్‌యా త్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

